


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 18 ఆగస్టు 2025 11 పేజీలు


## పందిరి తడకల మీద

# ప్రత్యక్షమైన కోడెల టిక్కెట్ల బుక్కులు

- రికార్డు రూంలో ఉండాల్సిన కౌంటర్ పొల్యూస్ బుక్కులు బయటికి ఎలా వచ్చాయి!?
- ఇవి ఆడిట్ అయిన బుక్కులేనా!?
- ఆలయ ఉద్యోగులపై అనుమానాలు!?





**సూర్య వేములవాడ-టౌన్**

వేములవాడ రాజన్న ఆలయంలో కోడెల టిక్కెట్ల కౌంటర్ పొల్యూస్ బుక్కులు పందిరి తడకల మీద ప్రత్యక్షమయ్యాయి. వివరాల్లోకి వెళితే... వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తుల పాలిట కొంగు (మిగతా 2లో)

## నాన్న, అన్నయ్య లేని లోటు...

# తీర్చమని ఆడబిడ్డ కోరింది..

- నా చెల్లి ఆహ్వానం నా మనసును కదిలించింది..
- ఎక్స్ వేదికగా కేటీఆర్ భావోద్వేగా వాక్యలు..
- పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా...
- కేటీఆర్ నర్మాలలో నవత పెళ్లికి హాజరైన ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్...

**సూర్య గంభీరావుపేట**

2లో



## గొల్లకొండ ఖిల్లాపై జెండా ఎగరేసిన

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న



- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ శివారులో బహుజనుల ముద్దుబిడ్డ, గొల్ల కొండ కోటపై జెండా ఎగరేసిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ (మిగతా 2లో)

## ఆదాయం ఘనం...

# అభివృద్ధి శూన్యం...

- ఆదాయం ఉన్న విఠలేశ్వరాలయంకు ఆధరణ కరువు
- ఖర్చు బారెడు... నిధుల మంజూరు మూరెడు
- 20 ఎకరాల మాగాని
- ఏటా రెండు లక్షల ఆదాయం ఏమైతున్నట్లు?.
- కోటి పరిహారం పరిహాసమేనా?
- అభివృద్ధి కమిటీ ఏర్పాటుకు గ్రామస్తుల డిమాండ్
- పట్టించుకోని దేవదాయశాఖ అధికారులు..

2లో



**సూర్య రామడుగు**

జీవితంలో సహజంగా మనుషులకు కష్టాలు కన్నీళ్లు బాధలు ఎదురవుతే ఆ దేవునికి చెప్పుకుంటారు... కానీ అదే దేవుడికి కష్టాలు కన్నీళ్లు ఎదురవుతే తుడిచే నాధుడు ఎవరు అనేది సందిగ్ధంలో పడిన వైనంపై సూర్య ప్రత్యేక కథనం....

# ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకం...

- ధర్మపురిలో పెరిగిన భక్తుల రద్దీ

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఏకాదశ రుద్రాభిషేకం అత్యంత వైభవంగా (మిగతా 2లో)



## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కేసులు పెట్టడం

# జైలుకు పంపడం

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్లలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- భవిష్యత్తుపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్

8లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**

# "పందిరి తడకల మీద ప్రత్యక్షమైన కోడెల టిక్కెట్ల బుక్కులు"

**(మొదటి పేజీ తరువాయి)**

బంగారం. ఇక్కడ కోడె మొక్కు ప్రధాన మొక్కుబడి. రాజన్నకు అత్యంత ప్రీతి పాత్రమైంది. ఆలయానికి వచ్చే ఆదాయంలో సగానికి పైగా కోడెల మొక్కుబడుల వల్లే వస్తుంది. కోడెల టిక్కెట్ల క్రయ విక్రయల్లోనూ కోడెల టిక్కెట్ల అమ్మకాల్లోనూ గతంలో ఎన్నో అవకతవకలు వెలుగు చూశాయి. ఇంకా వెలుగు చూస్తూనే ఉన్నాయి.

**- తాజాగా...**

రాజన్న ఆలయం అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలోని రికార్డు గది లో ఉండవలసిన కోడె మొక్కు టిక్కెట్ల కౌంటర్ పొల్యూస్ బుక్కులు లడ్డూ కౌంటర్ సమీపంలో ప్రైవేట్ తడకల పందిరి మీద ప్రత్యక్ష మయ్యాయి. వీటిని ఎవరు పడేశారన్న విషయాన్ని ప్ర క్కనపెడితే...! ఈ బుక్కులు ఆడిట్ అయిన బుక్కులేనా కాదా అన్నది ప్రధాన విషయం. ఆడిట్ అయిపోతే కొన్ని బుక్కులు బయట పారవేయరు అన్ని రశీదు బుక్కులనూ ధ్వంసం చేస్తారు. ఈ బుక్కుల నెంబర్లు ఆడిట్ లో ఉంటే, వీటి సిరీస్ తో ఆలయ ఉద్యోగులవరన్నా 'సెకండ్ కాఫీ' లు చేసి, అమ్ముకున్నారా? తేలాల్సి ఉంది. కౌంటర్ పొల్యూస్ బుక్కులు



ఆడిట్ కోసం వెలితే ఆడిట్ ఆఫీసులో ఉండాలి, లేదంటే ఆలయ రికార్డ్ రూంలో ఉండాలి. బుక్కులు బయటకు ఎలా వచ్చాయన్న దానిపై సర్వత్రా ఆలయ ఉద్యోగులపై అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.

**- ఏమైనా...**

తడకల పందిరి పై ప్రత్యక్షమైన కోడెల టిక్కెట్లు బుక్కుల బండారాన్ని బయట పెట్టి, ఆలయ అధికారులే నిజానిజాలు తేల్చాల్సి ఉంది.

# నాన్న, అన్నయ్య లేని లోటు... తీర్చమని ఆడబిడ్డ కోరింది..

**సూర్య గంభీరావుపేట**

నాన్న, అన్నయ్య లేని లోటు తీర్చమని ఆడబిడ్డ కోరిందని, ఇది నాకు ఒక ప్రత్యేక అనుభూతిని, చెల్లి కోరిన కోర్కెకు నా మనసు కదిలించిందని ఇది ఒక ప్రత్యేకమైన ఆహ్వానమని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ భావోద్వేగమైన వాక్యలు చేశారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నవత తన వివాహానికి కేటీఆర్ ను సోషల్ మీడియా ద్వారా ఆహ్వానించింది.ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుందని,కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచిందని,ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదు అది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ ఆ ఆడబిడ్డ ఆహ్వానం నా మనసును కదిలించింది. ఆమె కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యంగా భావించానని,నికార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ బలం, బలగం. గంభీరావుపేట



మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో వారు మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో తాను చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని, చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించానని కెటిఆర్ అన్నారు.ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది.ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి.. మనందరికీ ఒకటే కుటుంబం అని.చెల్లెలు నవిత-సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. మీకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నానని కేటీఆర్ భరోసానిచ్చారు. ఆడబిడ్డ పెళ్లికి అన్నయ్యగా ఆహ్వానించటం నా బాధ్యతగా భావిస్తున్నానని, నవత పెళ్లికి హాజరైన ఫోటోలను ట్యాగ్ చేస్తూ ఎక్స్ లో కేటీఆర్ పోస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాఫ్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకస్వామి గౌడ్ నర్మాల గ్రామశాఖ అధ్యక్షుడు ఆకునూరి రాజేందర్ నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్ నాయకులు పెద్దవేణి వెంకట్ యాదవ్ ధ్యాన బోయిన రాజేందర్ యాదిలాల్ ఆంజనేయులు కిషోర్ అనిల్ మంచేందర్ స్వామి రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం ఘనం... అభివృద్ధి శూన్యం...

**సూర్య రామడుగు.**

వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర వెంకటేశ్వర ఆలయం ప్రాచీన కాలం నాటిది.. నేడుఆలనా పాలన లేక అపరిశుభ్రతతో శిథిలవస్థకు చేరుతున్న పట్టించుకునే నాధులే లేరా అంటూ భక్తులు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... 20 ఎకరాల మాగాణి పంటలు పండుతూ ఆలయానికి ఏటా రెండు లక్షల ఆదాయంవస్తుంది. దానికి తోడు ఇటీవల కాలంలో భూసేకరణలో కుడి కాలువ నిర్మాణం లో భూమి కోల్పోతే కోటి రూపాయల పరిహారం వరకు వచ్చినట్లు సమాచారం. ప్రతి ఏడాది పూజలు పురస్కారాలతో అంగర రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం దసరా దీపావళి సంక్రాంతి దుర్గామాత వినాయక పూజలతో పాటు సంవత్సరానికి 5 సార్లు దేవాల యంలో భాజా భజంత్రీలతో ఊరేగింపు జరుపుతున్నప్పటికీ ఆలయానికి మాత్రం ఆలనా పాలన కరువైంది.. దేవాదాయశాఖ అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికే నిదర్శనంగా ఈ ఆలయం నిలుస్తుంది.. ప్రతి ఏటా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధి పేరట తీసుకువెళ్లడం దేవాలయానికి కనీసం ధూప దీప నైవేద్యం కూడా నోచుకోని స్థితిలో నెలకొంది. గడ్డిపరక తీసివేసే పరిస్థితి కూడా లేని దుస్థితిలో ఈ ఆలయం ఉండటంతో అధికారుల నిర్లక్ష్యం ఎలా కనిపిస్తుందో చెప్పనక్కర్లేదు... ప్రతి ఏటా ఈ విఠలేశ్వర వెంకటేశ్వర స్వామి ఆలయం పేరు పైన 20 ఎకరాల వ్యవసాయ భూమి ద్వారా వచ్చే రెండు లక్షల ఆదాయం వస్తున్నప్పటికిని అధికారులు మాత్రం కనీసం ఆలయానికి నిధులు మాత్రం అరకొరగా ఇస్తున్నారు. దీంతో నిధుల లేమితో అపరిశుభ్రతను తొలగించి పరిశుభ్రతగా మారాలని కనీస జ్ఞానం కూడా లేదంటే దేవుడిపై అధికారులకు ఎంత మక్కువ ఉందో చెప్పనక్కర్లేదనిపిస్తుంది... వచ్చిన ఆదాయాన్ని మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లి ఎక్కడో ఏదో ఖర్చులు లెక్కల కాగితాల మట్టుకే చూపించడం తప్ప అసలు ఆలయానికి అభివృద్ధి చేసిన దాఖలాలు మాత్రం ఇప్పటికి లేదని గ్రామ ప్రజలు భక్తులు ఆరోపిస్తున్నారు.. అదెపా దడప గ్రామంలోని వివిధ రూపాలలో భక్తులు దేవాలయ బాగోగుల కోసం చందాలుగా సమర్పించడం తప్ప అధికార యంత్రాంగం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం బాధాకరం. ప్రాచీన కాలం నాటి ఆలయం దొరల పాలనలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయం గంట మ్రోగితే ఊరే మేల్కొనేది. అలాంటి ఆలయాన్ని ఈ రోజు దిక్కుతోచని పరిస్థితిలో దేవుని శిథిలవస్థకు తెచ్చారంటే ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఎన్నో మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కనీసం ఏపుగా పెరిగిన చెట్లు కూలిపోతున్న గుడి గోపురాలను మరమ్మత్తు చేపించే దుస్థితి కూడా నోచుకోలేక పోతున్నారూ ఈ ఆలయంలోని దేవుళ్ళు.. సీతారాముల కళ్యాణం ప్రతిఏటా అంగరంగ వైభవంగా 1500 భక్తులతో కిక్కిరిసిపోయి కళ్యాణం జరిపినప్పటికి ని దేవాదాయ శాఖ నుండి 5వేల రూపాయలు సమర్పిస్తున్నారు. దాదాపు సీతారాముల కళ్యాణానికి రెండు లక్షలకు పైగా ఖర్చు వస్తున్నప్పటికిని అధికార యంత్రంగా మాత్రం రూపాయి ఖర్చు చేయడం లేదు అంతేకాకుండా ప్రతి దసరా ఊరు మొత్తం ఇదే ఆలయానికి విచ్చేసి జంబి (ఆయుధ) పూజ ఘనంగా జరుపుతారు.. అంతే కాకుండా ప్రతి దీపావళి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని ఆలయ మూర్తులను అలంకరించి పల్లకిలో వాడ వాడలా భార్యాభర్తల తో ఊరేగింపు చేయడం ఆనవా ఇతీ.. ఇంత ఆదాయం మాగాని ఉన్నప్పటికీ ఆ దేవుని కష్టాలు తీర్చే వదిలే కరువయ్యారు.. ఆలయాన్ని అభివృద్ధి చేసే వరకు ఆలయానికి వచ్చే ఇవ్వవద్దని అదే ఆదాయంతో గ్రామ ప్రజల ఆధ్వర్యంలోని కమిటీ ఏర్పాటు చేసుకొని ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటారని హెచ్చరిం స్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఈ ఆలయ అభివృద్ధిపై కమిటీ వేసి ఆలయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

## గొల్లకొండ ఖిల్లాపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న

**(మొదటి పేజీ తరువాయి)**

సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న. పీడిత, బలహీన వర్గాల కోసం పోరాడిన పాపన్న సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి" అని అన్నారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పర్శరాములు గౌడ్, జిల్లా అధ్యక్షులు బుర్ర పర్శరాములు గౌడ్, గణగోని సత్యన్న గౌడ్, పడాల రమేశ్ గౌడ్, బుర్ర కనకయ్య గౌడ్, పతంగి అనిల్ గౌడ్, మంజుల సంపత్ గౌడ్, ముంజ ప్రశాంత్ గౌడ్, బత్తిని కన్నయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేశ్ గౌడ్, బత్తిని రాజేశ్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకం...

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామికి దేవస్థానం పక్షాన స్థానిక వేద పండితులు, బ్రాహ్మణోత్తములచే ఏకాదశ రుద్రాభిషేకం, హారతి, మంత్రపుష్పం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, సూపరింటెండెంట్ ద్యావల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు బొజ్జ రాజగోపాల్, ద్యావల్ల సాయికుమార్, ద్యావల్ల విశ్వనాథ శర్మ, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు రావర్తి సాయికిరణ్, గుడ్ల రవీందర్, నేదునూరి శ్రీధర్, ఒజ్జల సౌజన్య నరేందర్, స్థానిక వేద పండితులు, బ్రాహ్మణులు, దేవస్థానం సిబ్బంది, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ధర్మపురి లో పెరిగిన భక్తుల రద్దీ




శ్రావణమాసం ఆదివారం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ధర్మపురిలో రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించిన తదుపరి ముందుగా శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అనంతరం అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## రేపు రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి కళ్యాణం

### - కళ్యాణ ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**సూర్య రామడుగు**



శ్రావణ బహుళ ఏకాదశి మంగళవారం రామడుగు మండలం గుండి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవము జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. మంగళవారంఉదయము 5 గంటలకు నిత్య ఆరాధన ప్రారంభము ఐదున్నర గంటలకు పంచామృత అభిషేకము అలంకరణ మహా నివేదన బలిహరణమంగళ నీరాజన మంత్రపుష్పము శాత్తుమొరై శంగోలము 8. 30 నిమిషములకు విశ్వక్సేన ఆరాధన, తదుపరి వాసుదేవ పుణ్యాహ వాచనము, కళ్యాణ మహోత్సవము. కళ్యాణోత్సవము తదుపరి తీర్థప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.. భక్తులందరూ పెద్ద ఎత్తున వచ్చి స్వామివారి కళ్యాణ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 18 ఆగస్టు 2025



# యజ్ఞంలా ఇందిరమ్మ ఇళ్ల నిర్వహణ

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
## - ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు చీర సారెను అందజేసిన ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యజ్ఞంల నిర్వహిస్తుందని, పేదల స్వంత ఇంటి కల నేడు ప్రజా ప్రభుత్వంలో నెరవేరు తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో బాలానగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కడప పూజకు హాజరయ్యారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని, వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మఇలు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. పట్టణంలో గ్రామాల్లో పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ పట్టాల పంపిణీ సమయంలో చెప్పినట్టుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఏదో ఒక దశలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చీరే సారెను అందజేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూస్తే ఎన్ని కోట్లు పెట్టిన ఈ సంతోషాన్ని తీసుకురాలేమని,నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. లబ్ధిదారుల మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, గతంలో పూరి గుడిసెల్లో రేకుల షెడ్లల్లో చెట్టు కింద వేసుకొని నివసించే వారమని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు మంజూరు అయ్యిందని సంతోషంగా చెప్తున్నారన్నారు. పేదలకు నాడు ఇందిరమ్మ ఇల్లే నేడు కూడా మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల అని, ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఆలోచించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని, మన ప్రాంత ప్రజల పక్షాన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ యువ ప్రో కబడ్డీకి నూకలమర్రి వాసి ఎంపిక

**సూర్య, వేములవాడ**



వేములవాడ మండలంలోని నూకలమర్రి గ్రామ కబడ్డీ క్రీడాకారుడు చందనం ప్రశాంత్ తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రశాంత్ గతములో జాతీయ స్థాయిలో కబడ్డీలో పాల్గొని మా గ్రామానికి పేరు తెచ్చారు. ఇపుడు ఆగస్టు నెలలో 24నుండి ప్రారంభం కానున్న తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకునందుకు ప్రశాంత్ ను జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రపంచ స్థాయిలో కబడ్డీలో పాల్గొని, గ్రామానికి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టియుడబ్ల్యుజే (ఐజెయు)2
## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, గంభీరావుపేట**



టీయూడబ్ల్యుజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడిగా బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంతోష్ చారి, కోశాధికారిగా నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శులుగా పల్లె శ్రీనివాస్, బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులుగా సిరిపురం అంజయ్య, పెరియార్ రామస్వామి, ఏడబోయిన శంకర్, రమేష్, గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన నారాయణ, షేక్ షబ్బీర్, మిట్టపల్లి బాలరాజు, భరత్, తోక దేవదాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## డీజే నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

**సూర్య, వేములవాడ**



గణేష్ ఉత్సవాల సందర్బంగా పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ అన్నారు. పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డిజే యజమనులతో సమావేశం నిర్వహించి, డి.జే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డిజేలు నిర్వహించిన, యాంప్లిపైయర్‌తో బాక్స్‌లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ, శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్‌తో బాక్స్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డిజేల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధుల ఆరోగ్యానికి ఇబ్బంది పడుతున్న నేపధ్యంలో డిజే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డిజేలకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

## సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులకు ఆహ్వానం


**- మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి**
**- చివరి తేదీ 23 వరకు**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఐదు ఎకరాల్లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం రాయితీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రాయితీ పొందదానికి అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్, మట్టి నమూనా పరీక్షలు చేసుకుని ఉండాలని తెలిపారు. కావాల్సిన రైతులు రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు, పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలు దరఖాస్తుకు జతచేసి ఈ నెల 23వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని సూచించారు.

## ఆత్మహత్య నివారణ పద్ధతులపై వెబినార్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



జాతీయ సామాజిక సేవా వారోత్సవం 2025లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ సామాజిక శాస్త్రం సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక వెబినార్ నిర్వహించారు.ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నం చందర్ విద్యార్థులకు ఆత్మ హత్య నివారణ పద్ధతులు అనే అంశంపై ఆన్లైన్‌లో మార్గనిర్దేశం చేశా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతలో ఆత్మహత్యా ప్రవర్తన పెరుగుతున్నందున దీనిని ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు.కుటుంబం, స్నేహితులు, అధ్యాపకులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే అనేక ప్రాణాలను రక్షించవచ్చని సూచించారు. ఆత్మహత్యలను ముందుగా గుర్తించే సూచనలను వివరించారు.తరచూగా నేను బతకడం అవసరం లేదనిపిస్తోంది,నేను లేకపోతే బాగుంటుంది వంటి మాటలు మాట్లాడుతారని అన్నారు.సామాజిక సంబంధాల నుండి దూరమ వడం,ఒంటరిగా ఉండడాన్ని ఇష్టపడటం, నిద్ర,ఆహారపు అలవాట్లలో అకస్మాత్తుగా మార్పులు రావడం,చదువు,పని పట్ల ఆసక్తి కోల్పోవడం,తీవ్ర నిరాశ,నిస్పృహ,డిప్రెషన్ భావాలను వ్యక్తపరచడం, మందులు,మద్యం, హాని కర పదార్థాల వినియోగం పెరగడం, స్వీయ హానికర ప్రవర్తన సంకేతాలు వ్యక్తుల్లో కనిపిస్తాయని తెలిపారు. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే కౌన్సెలింగ్, నిపుణుల సహాయం తీసుకోవడం అత్యవసరమని తెలిపారు.భవిష్యత్తులో సోషల్ వర్క్ విద్యార్థులు సమాజంలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ సేవలు,సహాయక వాతావర ణం సృష్టించడం వంటి బాధ్యతలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ప్రొఫెసర్ యం.స్వర్ణలత, సామాజిక శాస్త్రం,సంఘ సంక్షేమ శాస్త్రం బోర్డు ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ యం.ఐలయ్య,అధ్యాపకులు డాక్టర్ కె.సుభాష్, డాక్టర్ యస్.సాహితి, పరిశోధక విద్యార్థులు,సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రేజంగ్లా రజ్ కళశ యాత్ర

**సూర్య, వేములవాడ**



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి రేజంగ్లా రజ్ కళశ యాత్ర యాదవ రేజిమెంట్ కోసం చేస్తున్న యాత్ర రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎ టి యాదవ్ జాతీయ కార్యదర్శి సందవేణి మహేందర్ యాదవ్, జర్నల్ నక్క శ్రీనివాస్ యాదవ్ లను రాష్ట్ర యువజన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్,పట్టణ యాదవ సంఘం పెద్దలు అంబటి చంద్రశేఖర్ యాదవ్, యాదవ సంఘం పెద్దలు జడల రవీందర్ యాదవ్ వాసం మల్లేశం యాదవ్, చిర్రం మల్లేశం యాదవ్,నక్క కొమురయ్య యాదవ్,కుడుకల. తిరుపతి యాదవ్, ఎక్కాలదేవి. గణేష్ యాదవ్, బొజ్జ మల్లేశం యాదవ్, బత్తుల.మహేందర్ యాదవ్,గంగన్న యాదవ్, భూమన్న యాదవ్, అన్నబోయిన మల్లికార్జున్, మారవేణి. మహేష్ యాదవ్, అంబటి సందీప్ యాదవ్, కుమార్ యాదవ్, బోడుసు. విజయ్ యాదవ్, వేములవాడ పట్టణ, నియోజకవర్గం యాదవులు ఘనంగా సన్మానించి స్వాభుతం పలికి ర్యాలీని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు పలుమారి మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## నేడు అనంతగిరి పోచమ్మ తల్లీ ఆలయ
## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

**- మానకొండూరు ఎమ్మెల్యే రాక**

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు ఇల్లంతకుంట మండలం అనంతగిరి పోచమ్మతల్లీ ఆలయకమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంవున్నట్లు, మాన కొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరువుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి ఆదివారం తెలిపారు. చైర్మన్‌గా కోలపురి అంతగిరి, డైరెక్టర్లుగా గొట్టిపర్తి ముత్యం, చేని పోచవ్వ, కుంభం ముత్తయ్య, మీడిదొడ్డి శంకరయ్య, ఎల్లపల్లి మల్లయ్య, పల్లె తిరుపతి రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

# దేశంలోని సబ్బండ వర్గాలకు అంబేద్కర్ నాయకులు

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దేశంలోని సబ్బండ వర్గాలకు అంబేద్కర్ నాయకులు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి కొనియాడారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి బోగ శ్రావణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగం లికించి కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చట్టాలు, రక్షణలు కల్పించారు అన్నారు. చిన్న కుటుంబంలో పుట్టి అంటరానితనం అనే వివక్షతకు బలై కనీసం మంచి నీరు కూడా తాగలేని



పరిస్థితి ఎదురుకొన్నారని తెలిపారు. చదువుకోవడానికి ఒక మూలన కూర్చోపెట్టడం ఓర్చుకొని ప్రపంచంలోనే పెద్ద గ్రంథాలయంలోని పుస్తకాలు చదివారు. అలా చిన్న గుడిసె ఉద్భవించిన నిప్పు రవ్వ మహోజ్వల జ్యోతి అయి దేశంలోని అడుగు బలహీన వర్గాలకు మార్గదర్శకం చేస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు ఆశా కిరణంగా ఉంటారని తెలిపారు. ప్రత్యేకించి మహిళలు పని ప్రదేశంలో రక్షణలు ఉండాలని రాజ్యాంగంలో కల్పించారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, మద్దెల నారాయణ, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,కస్తూరి సత్యం, తరాల మహేష్, దూరిశెట్టి మమత, గడ్డల లక్ష్మి,మ్యాకల లక్ష్మి,సోమ లక్ష్మి,కశేటి తిరుపతి, మామిడాల కవిత, కందుకూరి నారాయణ, అక్కినపల్లి కాశీనాథ్, అనంతుల కాంతారావు, దువాసు రమేష్, మల్లికార్జున్, తక్కల దేవయ్య, బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య,నల్ల సురేష్, కంటె అంజయ్య, బాలరాజ్ పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం

## - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి కేంద్ర ప్రభుత్వమే కారణమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలరెడ్డి ఆరోపించారు. ఆదివారం నిర్మలా రెడ్డి జగిత్యాల జిల్లాలో ప్రైవేటు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి నాటిన సమయంలో తెలంగాణలో ఎక్కువగా రైతులు యూరియా వాడుతారని అయితే ఈ సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై చెడ్డ పేరు రావాలనే దురుద్దేశంతోనే యూరియాను రాష్ట్రానికి కావాల్సిన మేర పంపలేదని విమర్శించారు. ఈ విషయంలో రైతులు అర్థం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కంటే ముందే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అవసరమైన



యూరియా నిల్వలను పంపించాల్సి ఉందని ఇప్పటికైనా కేంద్రం యూరియాను అందించాలని ఆమే డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి రావాల్సిన నీటి వాటాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీపడబోదని,ఏదో వంకలు చెబుతూ ప్రాజెక్ట్ కట్టాలని చూస్తే ఒప్పుకునేది లేదన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు లేనిదే రాజ్యం లేదని రైతులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని నిర్మలా రెడ్డి భరోసా కల్పించారు.

# కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాష్ రావు ,పి.సి.హన్మంత రెడ్డి,ఆశోక్ రావు, విఠల్,ఎం.డి.యాకూబ్,రాధ తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,చూసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని



అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని జగిత్యాల రూరల్, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మేడిపల్లి, సారంగపూర్ మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రం మమత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం రోజు మృతురాలి తల్లి గుర్రం శంకరమ్మను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తు లో కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, శంకర్ గౌడ్, మల్లేశం యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హార్ట్ ఎటాక్‌తో నిరుపేద మహిళ మృతి

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ హార్ట్ ఎటాక్‌తో మరణించారు. వివరాల్లోకి వెళితే తుంగూరు గ్రామానికి చెందిన పిట్టల శోభ భర్తను కోల్పోయి ఒంటరి జీవితం గడుపుతూ ఎవరి మీద ఆధారపడకుండా తన సొంత కాళ్లపై కష్టపడుతూ పండ్ల బండితో జీవనం సాగిస్తుంది.ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా చాతిలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలిస్తున్నప్పుడు మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిత్యం అందరితో కలివిడిగా ఉంటూ నవ్వుతూ పలకరిస్తుండే శోభ హఠాత్తుగా చనిపోయింది అనే విషయాన్ని ఎవరు నమ్మలేకపోతున్నట్టు తెలుపుతున్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య దేవాలయములో ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ & ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, గౌరవ అధ్యక్షులు విద్యాసాగర్-లత,ధర్మకర్తలు భారతాల రాజసాగర్, రాజేష్, ప్రవీణ్,చంద్ర శేఖర్, రజని, గంగాధర్, అశ్విని, యాంసాని సత్యనారయణ, రాజేందర్, శ్రీధర్, కోటగిరి శ్రీనివాస్, అర్చకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మృత్యువాత

**సూర్య పెగడపల్లి**



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డ ఘటన బతిక పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బతిక పల్లి గ్రామానికి చెందిన మన్నె రాజనర్సు 59 వయస్సు గల వ్యక్తి రోజు లాగే ఆదివారం గ్రామ శివారు లోని చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి, చేపలు పట్టి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పొలం గట్టు పై కాలు జారిపడి మృత్యువాత పడ్డాడు మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెగడపల్లి ఎస్సైఈ.కిరణ్ కుమార్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్‌కు చలిగల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు గమ్య, గీతికలు ఆదివారం జగిత్యాల మినీ స్టేడియంలో జరిగిన జిల్లా అండర్ 15 వాలీబాల్ ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రాహీంపట్నంలో 18,19 తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినారని పాటశాల ప్రధానోపాధ్యాయులు లాతాదేవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పిడి వెంకట లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ నేతలు

**సూర్య ధర్మపురి**



రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు బాలగౌడ్, మండల అధికార ప్రతినిధి జాజాల రమేష్ పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని దండలకట్ట రైతులు, గంగాపుత్ర కాలని వాసులకు వరద నీరుతో ఎదురైన సమస్యలను కాసరపు బాలగౌడ్, న్యాయవాది జాజాల రమేష్ పరిశీలించారు. తమ స్వంత ఖర్చులతో జెసిబి ద్వారా వరద నీరు చేనుగా చెరువులో చేరే విధంగా కాలువ శుభ్రం చేయించారు. వీరి వెంట మార్కెట్ కమిటి డైరెక్టర్ మెరుగు పరశురాం, గోవిందుపల్లె కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురంశెట్టి మల్లేశం, నాయకులు కాసారపు రాజాగౌడ్, జుంజురు అశోక్, జంగిలి తిరుపతి, పాదం శంకర్, కొదురు పాక మల్లేశం, మడిశెట్టి లక్ష్మణ్, సంపేట నర్సయ్య, బోరే మల్లేశం, కల్లెద లక్ష్మణ్, తోకల లింగన్న, గొర్రె సురేష్, అలకుంట లక్ష్మీరాజం, కొల్ముల జనార్ధన్, రైతులు, గంగాపుత్ర కాలని వాసులు ఉన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న అంబేద్కర్ భవన్ వరంగల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించారు. వేదిక జిల్లా కన్వీనర్, సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు హాజరై మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1/70 యాక్ట్, అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టం, గ్రామ సభ తీర్మానాలు అమలుపరచాలని, ఆదివాసు లను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పొరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద ప్రజలందరిదని తెలియజేస్తూ ఈనెల 24న హనుమకొండలో (వరంగల్) నిర్వహించ తల పెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో టిపిసిసి అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్, హనంకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఆదివాసీ హక్కుల కార్యకర్తలు సోనీ సోరీ, బేలాబాటియా, రమణా లక్ష్మయ్య, గోడెం గణేష్, పౌర హక్కుల సంఘాల నాయకులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, నారాయ ణరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొ.డి నరసింహారెడ్డి, ప్రొ. కే. వెంకట్ నారాయణ, ఎస్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూర అభినవ్, వామపక్ష పార్టీల నాయ కులు జాన్ వెస్లీ, చల పతిరావు, కూనమనేని సాంబశివరావు, పోటు రంగారావు, మల్లేపల్లి ప్రభాకర్, కె. విశ్వనాథ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడీఎం రాష్ట్ర నాయకులు చంద్ర మౌళి, రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, వేదిక రాష్ట్ర కో కన్వీనర్లు మార్వాడీ సుదర్శన్, కట్టా విశ్వనాథ్, రత్నకు మార్, గుమ్మడి కొము రయ్య, రామిల్ల బాపు, బొడ్డుపల్లి రవి,జిందం ప్రసాద్, వై.లెనిన్, రైతు సంఘం రాష్ట్ర నాయ కులు ఎరుకల రాజన్న, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, నారా వినోద్, బండారి రాజలింగు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల జిఎం కార్యాలయం పైకి భారీ వృక్షం

- ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు...?

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని అడ్రియాల జీఎం కార్యాలయం భవనం పై భారీ వృక్షం మండలు ప్రమాదకరంగా మారాయి. ప్రక్కనే ఉన్న మర్రి వృక్షం భారీ కొమ్మలు కార్యాలయం పైనే ఉన్నాయి. ప్రతి రోజు ఈ ప్రాంతంలో పర్యటించే ఫారెస్ట్ అధికారులు దీనిని గ్రహించకపోవడం శోచనీయం.

- పివిరావు,
సెంటినరీ కాలనీ

## పోచమ్మ వాడ మంథని మహిళల నిరసన

- బురదరోడ్డుపై వరినాట్లు వేసిన మహిళలు

**సూర్య, మంథని**



చినుకురాలితే చిత్తడవుతున్న రోడ్లపై నడవాలంటే నరకం కన్పిస్తుందంటూ మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం పోచమ్మవాడ వాటర్ ట్యాంక్ సమీప వాడలో బురదరోడ్డుపై వరినాట్లు వేశారు. మంత్రి నియోజకవర్గ కేంద్రమైన మంథనిలో మహిళలు నిరసన చేపట్టడం చర్చనీయాంశమైంది.మంత్రి శ్రీధర్‌బాబు సామాన్య ప్రజల కష్టాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మంథనిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని గొప్పలు చెప్పన్న మంత్రి కనీసం మట్టి రోడ్లు లేకుండా చర్యలు తీసుకోవడం లేదన్నారు. వర్షాలు కురిసి రోడ్లన్ని బురదమయమై నడవలేని పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోయారు. మంత్రి శ్రీధర్‌బాబు మా కష్టాలను పట్టించుకుని వెంటనే సీసీ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు.

## సెంటినరీ కాలనీలో కార్మిక వాడల్లో సమస్యలు తీర్చాలి

- సిఐటియు బస్తీ బాటలో డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీలోని కార్మిక నివాస ప్రాంతాల్లో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో బస్తీ బాట చేపట్టారు. క్వాటర్ లలో సమస్యలను సేకరించారు. డ్రైనేజీ నీరు వర్షం కురిస్తే నీరు లోపలికి వస్తున్నాయని, క్వార్టర్ లలోని బాల్కానీలలో బిచ్చులు ఊడి పడుతున్నాయని, వెంటనే రిపేర్ చేయించాలని, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని, చెత్త,కోతులు,పందులు, కుక్కల బెడద తగ్గించాలని కార్మిక కుటుంబాలు తమ సమస్యలను వెల్లడించారు. ఈ సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకు పోగా స్పందించిన సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్ సంఘటన స్థలానికి వచ్చి తన బృందంతో విజిటింగ్ చేసి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. కార్మిక కుటుంబ సభ్యులు కూడా చెత్తా చెదారం, కవర్స్ క్వార్టర్స్ మధ్యలో వేయకూడదని, డస్ట్ బిన్‌లో వేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉండుటకు తోడ్పడాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, ఈ.కుమార్, ఏం.వెంకటేశ్వర్లు, కె. వేణుగోపాల్, బీ.రాయమల్లు, ఏం.ప్రభాకర్, ఎన్.రమణా రెడ్డి, కె.సత్తయ్య, పి.రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం

**సూర్య-పెద్దపల్లి రూరల్**




లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి (ఎంజెఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని తుర్కల మద్దికుంట గ్రామంలో లయన్ గంట్ల రామచంద్రా రెడ్డి, లయన్ మత్యాల రాజయ్య పర్యవేక్షణలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో 72 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే మధుమేహంతో బాధపడుతున్న వారికి పాటించవలసిన ఆహారపు అలవాట్ల పాంప్లెంట్స్ ఇవ్వడంతో పాటు కొత్తగా షుగర్ డిటెక్ట్ అయిన వారిని ఫాలో అప్ టెస్టుల కొరకు హాస్పిటల్ కి సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్, సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ కళాశికం మహేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ లయన్ జక్కుల సాయిలు పటేల్, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేద బావిలోపడి వృద్ధురాలి మృతి

**సూర్య ధర్మారం**



మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు శనివారం నాడు చేద బావిలో పడి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చల్ల రాజమ్మ (78)గత కొన్ని రోజులుగా బిపి.గుండె సంబంధిత అనారోగ్య కారణాలతో బాధపడుతుంది. అట్టి వ్యాధులు ఎప్పటికి తగ్గవని ఇట్టి వ్యాధి కారణంగా జీవితం పై విరక్తి చెంది ఆమె ఇంటి సమీపంలో లోని చేద బావిలో పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఆమె కొడుకు చల్ల గంగయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## బీజేపీ ఒక్కరోజు నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున నిర్వహించే ఒక్క రోజు దీక్షను విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్‌పూర్ ఎక్స్ రోడ్ నుండి టాకీస్ వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆవరణలో వాణిజ్య సముదాయం ఏర్పాటు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల హాస్పిటల్‌గా మార్చాలని, గ్రంథాలయం కొరకు స్వంత భవనాన్ని నిర్మించి దానిని ఆధునీకరణ చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లోని వ్యవసాయ భూములకు వెళ్ళుటకు దారులను గుర్తించి మెటల్ రోడ్డు నిర్మించాలని, మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో నిధుల కొరత వల్ల పారిశుద్ధ్యం, లైటింగ్ లోపించిందని, కావున వెంటనే పంచాయి తీలకు నిధులు సమకూర్చాలని, తదితర సమస్యల పరిష్కారం కొరకు నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మారు మ్రోగిన రామనామస్మరణ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో హనుమాన్ స్వామి దీక్షపరుల మాల విరమణతో స్వాముల ఊరేగింపులో రామనామ స్మరణ మారు మ్రోగింది. ఆంజనేయస్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకున్న ఆంజనేయ స్వాములు నగర సంకీర్తనలతో రామ నామ స్మరణ చేసుకుంటూ ఊరేగింపుగా తరలి వెళ్లారు. మాల విరమణ కు కొండగట్టుకు తరలివెళ్లిన వారిలో స్వాములు పంజాల శ్రీనివాస్, ఉయ్యాల చంద్రయ్య, ఉయ్యాల శ్రీధర్, తిప్పని శ్రీనివాస్, కేక్కర్ల తిరుపతి, పోశాల రాజు, పులి రాములు, దేశిని రాజు, ఉయ్యాల సంపత్, దేశిని సతీష్, దేశిని సాగర్,పుల్లూరి మల్లేష్, పోశాల బన్నీ, బ్రహ్మన పెల్లి లక్కీ తదితరులున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్, ఉయ్యాల పోచాలు గౌడ్, దేశిని స్వామి, దేశిని పోచాలు, ఉయ్యాల మొగిలి, దేశిని శ్రవణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షులుగా కొండి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దబ్బెట సంతోష్, కోశాధికారిగా జంగిలి పోషాలు, ఉపాధ్యక్షులుగా బర్ల సధి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కుటుంబ భరోసా ఇంచార్జి సుబ్రమణ్యం, మండల మాజీ అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి, సందవేణి నాగరాజు, మాజీ



ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్ దసారి రమేష్, సభ్యులు వడ్లకొండ సంపత్, కుమార్, నాగరాజు, సతీష్, చింటూ,నారి,అనిల్, కుమార్, సుధాకర్, శేషి,గణేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తుకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం

## - పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపాల నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ మండపం భద్రత, బందోబస్తు నిర్వహణ కొరకు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిన ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని, ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు http://policeportal.tspolice.gov.in% అనే పోర్టల్ నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు పలు సూచనలు చేశారు. భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.



భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలనీ అన్నారు. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, అగ్ని నిరోధకాలుగా డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో, శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్‌కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు కి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి. గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లోగన్స్ చేయకూడదు. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100కి సమాచారం అందించాలి. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి, అదేవిధంగా డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి.గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి. పోలీసు లు సూచించిన నియమాలను, నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసులకి సహకరించాలని ఎస్పీ కోరారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సంకీర్తనలు
- అలరించిన చిన్నారుల వేషధారణ, ఉట్టికొట్టే కార్యక్రమాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కృష్ణాష్టమి దీనినే జన్మాష్టమి అని కూడా అంటారు ఇది హిందూ మతంలో శ్రీకృష్ణుడి జన్మదిన పురస్క రించుకొని జరుపుకునే పండుగ ఈ పండుగను సాధారణంగా శ్రావణ మాసంలో కృష్ణపక్షంలోని అష్టమి తిథినాడు జరుపుకునే పండుగ. హిందు వులు పరమ పవిత్రంగా జరుపుకునే పండుగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి ఈ సందర్భంగా శనివారం భక్తులు ఉదయాన్నే ఆలయాల్లో రాధాకృష్ణ మూల విరాట్ విగ్రహాలకు పంచామృతాలు పండ్ల రసాలతో అభిషేకాలు జలాభిషేకాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి నివేదించారు. వివిధ ఆలయాలతో పాటు మురళి లోలుని ఆలయాలు ప్రత్యేకంగా భక్తులతో కిటకిట లాడాయి. శ్రీకృష్ణ సంకీర్తనలతో ఆలయాలు మారు మ్రోగాయి. మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి యాదవ్ నగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ వేషాధారణతో చిన్నారులు అలరించారు. శ్రీకృష్ణుని ప్రీతిపాత్రమైన వెన్న పాలను ఉట్టిలో ఉంచి పుట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ రోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి కొట్టిన విజేతలకు నగదు ప్రోత్సాక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ముష్కే రవి, ఉపాధ్యక్షులు జునుమాల మల్లేష్ (డ్రైవర్), ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేష్, ఓదెల మాజీ జెడ్ పి టి సి గంట రాములు యాదవ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా డైరెక్టర్ తాతరాజు, మాజీ సర్పంచ్‌లు ఈద సత్యనారాయణ రెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, మాదాసి సతీష్, బండ రవీందర్ రెడ్డి,ఎంపీటీసీ కదురు మానస సతీష్, మార్కెట్ డైరెక్టర్లు ముస్కు శ్రీనివాస్, ముస్కు తిరుపతి, మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు, రానవేన రామస్వామి, నాయకులు పెంట రాజమల్లు, నోముల శ్రీనివాస్, గొడుగు సతీష్, జునుమాల రాజకొమురయ్య, జునుమాల ఓదెలు, గొడుగు రాజయ్య, జంగిలి కుమార్, ముస్కు దేవయ్య మలా రెడ్డి, ఆవుల బక్కల రామన్న, ఆవుల తిరుపతి,యాదవ కుల సంఘం నాయకులు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వెంకట్రావుపల్లిలో 'కేసీఆర్'కిట్ పంపిణీ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని వెంకట్రావుపల్లేలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు కేటీఅర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్‌ను పురస్కరించుకొని ఆదివారం కేసీఆర్ కిట్ లను తల్లీ బిడ్డలకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ ఏంద్ర చందన్ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల్లులకు కేసీఆర్ కిట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్‌లో కేసీఆర్ కిట్ల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని,కేసీఆర్ కిట్‌లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి అని కేసీఆర్ మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడంలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఏస్ గ్రామ అధ్యక్షులు తోటపెల్లి తిరుపతి, జెట్టి నాగరాజు, ఐరెడ్డి అఖిల్రెడ్డి, జెట్టి నవీన్, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, నర్సింగోజు శ్రావణ్, యాగండ్ల ప్రశాంత్, ఏంద్ర వెంకటేష్, రామగిరి, ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రుల నియోజకవర్గంలో దళిత బంధు నిరసన దీక్ష సమావేశాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలోని మంత్రుల నియోజకవర్గంలో దళిత బందుపై నిరసన దీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు ఊట్ల శ్రీను, మంథని నియోజకవర్గ దళిత బంధు కో-ఆర్డినేటర్ గద్దల శంకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. 20 నెలల నుండి దళితులకు అంబేద్కర్ అభయహస్తం పేరు పైన రూ.12 లక్షలు ఇస్తానని చెప్పి దళితుల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చినాక దళితులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గురించి దళితులకు ప్రతి నియోజకవర్గానికి వెళ్లి వివరించడం జరుగుతుందని తెలి పారు. కాబట్టి ఒక్క దళితులనే కాదు సబండ జాతులను ఈ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని, ఆ 420 హామీల గురించి, అంబే ద్కర్ అభయహస్తంపై పూర్తి వివరణ వచ్చేటట్టు ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన విధానాన్ని వివరిస్తామని తెలిపారు.

# ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరీ


**సూర్య చందుర్తి**



చందుర్తి మండలకేంద్రంలోని దీక్షిత ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరి జరిగింది. స్థానిక ఎస్సై జె.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దీక్షిత్ ఇండియన్ గ్యాస్ గోదాంలో ఈ నెల 16న సాయంత్రం సమయంలో తాళం వేసి ఇంటికి వెళ్లి తిరిగి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు ఆఫీస్ నిర్వాహకులు వెళ్లి చూడగా, ఆఫీస్ రూమ్ యొక్క గోడకు రంధ్రం చేసి , ఆఫీస్ లో రికార్డ్స్ చెల్లచెదురుగా పడి ఉండి, ఏడు వేల రూపాయలు నగదు పోయినట్లుగా యాజమాన్యం వారు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి, వేలే వేలిముద్ర మరియు క్లూస్ టీం నిపుణులు పర్యవేక్షణలో తగిన ఆధారాలు సేకరించి, సిసిటి ఫుటేజ్ పరివేక్షించి విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆర్థిక సహాయం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం సాహేబ్ పల్లి గ్రామానికి చెందిన దుర్గం కౌంసవ్వ అనే మహిళ నిన్న రాత్రి అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస రావుకి విషయం తెలియజేయగ అట్టి నిరుపేద కుటుంబానికి తన వంతు సాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సాయబ్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆ నిరుపేద కుటుంబానికి ఇవ్వడం జరిగింది.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘ ప్రమాణస్వీకారోత్సవం...

**సూర్య కరీంనగర్**



తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం కరీంనగర్ (ఎల్.వి.ఆర్.పి) లోని లక్ష్మీనగర్, వాసవి నగర్, రాఘవేంద్ర నగర్, పోచమ్మ వాడకాలనీల ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం, వనభోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కన్న కృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, వాసవి వృద్ధాశ్రమం అధ్యక్షులు సామ నారాయ ణ, జిల్లా ఆవోప అధ్యక్షులు కొమరవెల్లి వెంకటేశం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ట్రస్టు చైర్మన్ చిట్టి మల్ల శ్రీనివాస్, పట్టణ అవోపా అధ్యక్షులు నలుమాచు సుదర్శన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆర్య వైశ్య జిల్లా సంఘం ముఖ్య నాయకులు, అతిథుల సమక్షంలో రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. కరీంనగర్ లోని (లక్ష్మీనగర్, వాసవి నగర్, రాఘవేంద్ర నగర్, పోచమ్మ వాడ) ల ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం (ఎల్.వి.ఆర్. పి) నూతన కార్యవర్గం అధ్యక్షులుగా గుడిసె రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దొంతుల పవన్ కుమార్, కోశాధికారిగా బొడ్ల శ్రీశైలం, అదనపు కార్యదర్శిగా కొంజర్ల నవీన్ కుమార్, పిఆర్ఓ గా పెద్ది రమేష్ తో పాటు 20 మంది గౌరవ సలహాదారులుగా, 20 మంది ఉపాధ్య క్షులుగా, 20 మంది సంయుక్త కార్యదర్శు లుగా, 20 మంది కార్యవర్గ సభ్యుల చేత వారి పదవి బాధ్య తలకు ప్రమాణస్వీకారోత్సవాన్ని చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కన్న కృష్ణ, ఎన్నికైన నూతన అధ్యక్షులు గుడిసె రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... సమాజంలో ఆర్యవైశ్యులకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని, ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా కార్య క్రమా ల్లో ఎప్పుడు ముందు వరుసలోనే అనే ఉంటారని అన్నారు. ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారం,వాణిజ్యం సేవా కార్యక్రమాల్లో కాకుండా ప్రజాసేవ, రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షిస్తూ పిలుపు నిచ్చారు. ప్రతి ఆర్యవైశ్యుడు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఆర్యవైశ్యులంతా ఒకరికొకరు సహాయ, సహకారాలు అందించుకోవాలని, ప్రతి సంఘానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ ఘనంగా శాలువాలతో సత్కరించి వారికి మెమోటోలు అంద జేశారు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. సామూహిక వనభోజనా ల్లో భాగంగా ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులందరికీ విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు సిరిపురం నాగభూషణం, నేతి రవి కుమార్, బండ కృష్ణమూర్తి లతో పాటు వైశ్య సంఘం రాష్ట్ర,జిల్లా,పట్టణ నాయకులు, లక్ష్మీనగర్, వాసవి నగర్, రాఘవేంద్ర నగర్, పోచమ్మ వాడల్లోని సుమారు 400 మంది ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు, కులస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెరిట్ అవార్డులు విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి


**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసి యేషన్ (ఆవో పా) ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డులు ప్రదానం చేశారు. ప్రధాన వక్తగా హాజరైన మంగళ శ్రీనివాస్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కో ఆర్డినేటర్) మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆవోపా అధ్యక్షులు నలుమాసు సుదర్శనం మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని చెప్పారు. మెరిట్ అవార్డ్స్ కన్వీనర్ ఆకనపల్లి జ్యోతి నివేదికను సమర్పించారు. ఈ అవార్డులలో 100 మంది విద్యార్థులకు పది బంగారు పతకాలు, 8 వెండి, 8 రజత పతకాలు, అలాగే ఇతరులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమానికి సహకరించిన చిటుమల్ల శ్రీనివాస్ (భోజన వసతి), డా. కొల్లూరు రమేష్ (సర్టిఫికెట్లు, మెమెంటోలు) ప్రత్యేకంగా గుర్తింపు పొందారు. దాదాపు 27 మంది దాతలు శాశ్వత సభ్యత్వం ద్వారా సహకరించారు. కార్యక్రమంలో టిఎస్ ఆవోపా ఉపాధ్య క్షులు సామ నారాయణ, వ్యవస్థాపక సభ్యులు తోట లక్ష్మణరావు, టౌన్ ఆవోపా ప్రధాన కార్యదర్శి వల్లాల సత్యనారాయణ, కోశాధికారి కటకం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, విశ్వనాథం రమేష్, అయిత యోగేంద్ర ప్రసాద్, ముస్త్యా సతీష్, కొమురవెల్లి వెంకటేశం, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదర సురేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసా గర్, ఆవోపా భవన్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం సుధాకర్, ప్రధాన కార్యదర్శి చీకోటి గాంధీ, అయిత ఈశ్వర్ ప్రసాద్, ఉప్పుల రమేశం, డా. కాసం శివకుమార్, డా. వెంకటేశ్వర్లు, పట్టణ ఉప కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన వరాల సంపత్, మంద రాజిరెడ్డి లు గత కొన్ని నెలల క్రితం అనారోగ్యాని కి గురై చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకోగా ఇటీవల ప్రభుత్వం నుండి మంజూరీ కాగా ఆదివారం మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వరాల రమేష్, నాయకులు తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## రేజంగ్ రజ్ కలశ యాత్ర - కరీంనగర్ చేరిక

**సూర్య కరీంనగర్**



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజంగ్ రజ్ కలశ యాత్ర ఆదివారం సాయంత్రం గీత భవన్ నుండి ప్రారంభమై కలెక్టరేట్ మీదుగా భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ స్కూల్ వరకు ర్యాలీగా కొనసాగింది. ఒగ్గుడోలు, కోలాటాల నృత్యాలతో ర్యాలీ ఆకట్టు కుంది. అనంతరం విద్యానికేతన్‌లో సభ జరిగింది. 1962 భారత్–చైనా యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన 114 మంది యాదవ వీరయోధుల స్మర ణార్థంగా, అహిర్ (యాదవ్) రేజిమెంట్ స్థాపన కోసం బీహార్‌లో ప్రాం ంభమైన ఈ యాత్ర 28 రాష్ట్రాలు దాటి తెలంగాణలోకి చేరి, ఈరోజు కరీంనగర్‌కు వచ్చింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ జక్కుల శ్రీని వాస్ యాదవ్, నక్క మహేష్ యాదవ్, ర్యాలీ కన్వీనర్ సందేవేణి మహేం దర్ యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఓదెలు యాదవ్, సౌగాని కొమురయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ యాదవ్, మాజీ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్, మంచాల రవీందర్ యాద వ్, మర్రి శ్రీనివాస్ యాదవ్, చేర్ల పద్మా యాదవ్, సందేవేణి గీతాంజలి యాదవ్, భాషవేణి మల్లేశం యాదవ్, జంగ కొమురయ్య యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఏ.టి. యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలు మార్ మల్లేష్ యాదవ్, కాల్వ మల్లేష్ యాదవ్, కాల్వ శ్రీనివాస్ యాదవ్, పంబాల శ్రీనివాస్ యాదవ్, సువేన్ యాదవ్, దాడి సంపత్ కుమార్ యాదవ్, చేరాలు యాదవ్ తదితర నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముకరంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో అన్నీ కలిపి అయిదు లక్షల ముప్పై వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సహాయం అందుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఈ విధంగా ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కరీంనగర్ నియోజక వర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు పొందిన వారిలో మిర్జా ఉర్బాన,గాలిపల్లి అనూష,మంతెన విజయ,పథకాల శోభారాణి,మూల పుత్రమ్మ,రేష్మా తబసుమ్,బిషాన్ సింగ్ సర్దార్,మాచర్ల రాము,నందికొండ మణిదీప్,కాసర్ల అంజయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్,మూల రవీందర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, నదీమ్,మాసుం ఖాన్ పాల్గొన్నారు.

## బోరు పూజ ప్రారంభించిన ప్రభాకర్ యాదవ్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం పందికుంటపల్లి గ్రామంలో కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి బండి సంజయ్ నిధుల ద్వారా మంజూరు అయిన బోరును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్ మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్ పురేళ్ల శ్రీకాంత్ గౌడ్ బూత్ కమిటీ అధ్యక్షులు దయ్యాల వీరమల్లు జంగిలి కరుణాకర్ పురంశెట్టి మల్లేశంకార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లారీ,ఎలక్ట్రికల్ బస్సు ఢీ

### త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..

**సూర్య వీణవంక / శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం వంకాయ గూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. ఎదురెదురుగా వస్తున్న యాసిడ్ కాళీ ఆయిల్ లారీ ట్యాంకర్,ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులు సురక్షితం కరీంనగర్ టు డిపో ఆర్టీసీ బస్ బస్సు డ్రైవర్ కు సతీష్ స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ నిద్ర నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పి ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## యూరియా బస్తాల గొడవ...

### - పోలీస్ స్టేషన్లో రైతు ఫిర్యాదు

**సూర్య వీణవంక / శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో యూ రియా బస్తాల కొరతతో రైతుల లొల్లి రైతులకు తప్పని తిప్పల, వివరాల్లోకి వెళితే ఆదివారం నాడు మండలంలోని గద్ద పాక సహకార సొసైటీ ఎరువుల దుకాణం ముందు రైతులు భారీగా యూరియా కోసం గంటల తరబడి వరుసలో నిలుచుని ఉన్న కాచాపూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల కొము రయ్య, రైతు విసుగెత్తి సహకార సంఘం సభ్యుడు ముత్యాజ్ మురళి,తమకు తెలిసిన వారికే 10,20 బస్తాలు వరకు యూరియా ఇస్తున్నారని,ఎరువుల దుకాణం వేల పాల లేకుండా ఆరు గంటలకే తెరిచి తెలిసినవారికి ఇవ్వడ ంతో మాకు యూరియా అందడం లేదంటూ ఆందోళన చేశారు. అంతలో సహకార సంఘ సభ్యుడు అయినా మురళి రైతు పై గొడవకు దిగాడు. దీంతో ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగింది. ఈ గొడవ కాస్త పెరిగి పోలీస్ స్టేషన్ లో రైతు ఫిర్యాదు చేశారు.

## బావిలో దూకి మహిళ మృతి

**సూర్య వీణవంక /శంకరపట్నం**



వ్యవసాయ బోరు బావిలో దూకి మహిళా మృతి చెందింది. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ లో జరిగింది. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. కాచాపూర్ గ్రామానికి చెందిన అబ్బు శకుంతల(58) అనే మహిళ గత కొంతకాలంగా తిస్థిమితంతో బాధపడుతూ ఉండేదని గ్రామస్తులు తెలిపారు,ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తన భర్త సత్యనారాయణ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్సై కే శేఖర్ రెడ్డి తెలిపారు.

## వృద్ధ మహిళ అదృశ్యం పోలీసుల కేసు నమోదు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన పెగూడ మల్లవ్వ అనే వృద్ధ మహిళా అదృశ్యం అయినట్లు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వృద్ధ మహిళ శనివారం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆమే ఆచూకీ తెలియకపోవటంతో అదృశ్యం అయినా మహిళా సోదరుడు ఈరవేణి రాయమల్లు పోలీస్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కృష్ణ "త్రీడి ఆర్ట్"తో అంతా కనికట్టు మాయాజాలం

## -సౌత్ ఇండియాలోనే త్రిడి ఆర్ట్‌లో కృష్ణ ప్రతిభ అమోఘం - స్వతహాగా త్రీడీ ఆర్టిస్ట్‌గా మారిన కృష్ణ

## - అంతర్జాతీయ స్థాయిలో ఆయన ప్రతిభకు అడ్డు లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈయన పేరు సింగారపు శివరామకృష్ణ, ఈయనను ముద్దుగా ఎస్ఎస్ఆర్ కృష్ణ అని పిలుస్తారు. ఈయన స్వగ్రామం మంథని. ప్రస్తుతం ఈయన సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో కాంట్రాక్టు బేస్ లో మెకానికల్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఎలాంటి కోర్స్ లేని త్రీడీ ఆర్టిస్ట్ గా తన ప్రతిభతో అమ్మ పోచమ్మ ప్రోత్సాహంతో సౌత్ ఇండియా లోనే తిరుగు లేని త్రీడీ ఆర్టిస్ట్ గా నిలిచారు. ప్రతిభకు హద్దులు, ఎల్లలు ఉండవనే దానికి నిదర్శనం మన తెలంగాణ బిడ్డ శివరామకృష్ణ నిదర్శనంగా పేర్కొనవచ్చు. 14 సంవత్సరాలుగా త్రీడీ ఆర్టిస్ట్ గా ఎదగడానికి నానా కష్టపడి నేడు అంతర్జాతీయ, జాతీయ స్థాయి లోనికి తన ప్రతిభను చాటుతున్నారు. ముఖ్యంగా త్రీడి ఆర్ట్ అంటే తాను గీసిన, వేసిన బొమ్మ మన కంటికి కనికట్టు మాదిరిగా అక్కడే ఉన్నట్టు కనిపిస్తుంది. ఇలాంటి సుమారు 2000 బొమ్మల వరకు ఆయన గీశారు.



### - స్థానికం నుంచి అమెరికా వరకు ఆయన ప్రతిభకు ప్రశంసలు:-

భారతదేశంలో పది మందికి మించి లేని అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్టుల్లో సౌత్ ఇండియా నుంచే కృష్ణ ఒక్కరే టాపర్ గా నిలిచారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. దాదాపు 40 నిమిషాల పాటు త్రీడీ ఆర్ట్ పైన చర్చించుకున్నారు. రాజ్ భవన్ లో ఒక త్రీడీ ఆర్ట్ చేయాలని, రాజ్ భవన్ స్కూల్ పిల్లలకి త్రీడీ ఆర్ట్ నేర్పించాలని సూచించారు. గతంలో గ్రీస్, పాకిస్తాన్, సింగపూర్, జర్మనీ దేశాల నుంచి ఆహ్వానం అందుకున్నారు. ఆగస్టులో అమెరికాలో జరిగిన డౌన్ టౌన్ మినియాపలిస్ స్ట్రీట్ ఆర్ట్ ఫెస్టివల్ కి మొత్తం ఆసియా ఖండం నుంచే ఆహ్వానించబడి, పాల్గొన్న ఏకైక త్రీడీ ఆర్టిస్ట్ అని చెప్పవచ్చు. రాహుల్ గాంధీ పాదయాత్ర లో త్రీడి ఆర్టిస్ట్ కి ప్రత్యేక ఆహ్వానం అందగా ఆయన పాల్గొన్నారు. ఆయన వేసిన పట్ల చాలా సంతోషంగా ఉందని రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదిక లో పేర్కొన్నారు.






దేశంలో త్రీడి ఆర్ట్ అభివృద్ధి నీతోనే సాధ్యం అని ఢిల్లీ ఎంపీ జగదాంబిక పాల్ , రోశయ్య, తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నుంచి ప్రశంసలు అందుకున్నారు. జపనీస్, టర్కిష్, రష్యన్, పోర్చుగీస్, చైనీస్, ఫిలిప్పీన్స్, కొరియన్, జార్జియన్, హంగేరియన్, గ్రీక్, మాసిడోనియన్, అల్బేనియన్, ఇంగ్లీష్, ఉర్దూ లాంటి 100 కి పైగా ప్రపంచ భాషల్లో ఆయన త్రీడీ ఆర్ట్స్ పైన కథనాలు చేశారు. దేశంలోనే మొట్టమొదటి త్రీడి డ్రాయింగ్ బుక్ రచించి, కాపీరైట్స్ పొందిన రచయిత గా ఆయన నిలిచారు. ఆన్ లైన్ లో 100 పేజీలతో ఈ బుక్కు ను ఉంచారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ యూపీ ఎంపీ జగదాంబిక పాల్ చేతుల మీదుగా నేషనల్ అవార్డ్, దేశ రత్న అవార్డు ను అందుకున్నారు. అదే విధంగా ఎస్ ఎస్ ఆర్ కె అకాడమీ ద్వారా ఆన్ లైన్ లో త్రీడీ ఆర్ట్ క్లాసెస్ నేర్పుతున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో , విదేశాలలో నుంచి త్రీడీ ఆర్ట్స్ పై శిక్షణ పొందుతున్నారు. గూగుల్ సెర్చ్ ఇంజిన్ లో ఎస్ఎస్ఆర్ కె -త్రీడీ ఆర్ట్స్ అని సెర్చ్ చేసి కూడా చూడవచ్చు. త్రీడీ చిత్రకళలో 10 యుకె పేటెంట్ హక్కులు సాధించారు.

# లబ్ధిదారులకు కోటి రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాసముండే 111 మంది లబ్ధిదారులకు రూ.1,11,12,876 విలువగల చెక్కులను కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గం లో నిరుపేద కుటుంబం ఉండకూడదనే ఒక లక్ష్యంతో అభివృద్ధివైపు అడుగులు వేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు. అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో నాలుగు కోట్ల రూపాయలతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా అడుగులు వేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చూస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందని వివరించారు. మూతపడ్డ బీ-పవర్ హౌస్ 62.5 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ స్థానంలో 800 మెగావాట్ల పవర్ ప్రాజెక్టును తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే

# కేసులు పెట్టడం జైలుకు పంపడం

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ - సిరిసిల్లలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## - భవిష్యత్తుపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కేసులు పెట్టడం జైలుకు పంపడం అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు, బూత్ కమిటీ నాయకులతో కేటీఆర్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో సిరిసిల్ల మానేరు మండుటెండల్లో నిండుగ పారేదని, కాంగ్రెస్ వచ్చాక ఎడారిలా మార్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో సాయి రెడ్డి అనే వ్యక్తి ఇంటి ముందు గోడ కట్టి అతడు ఆత్మహత్య చేసుకునే వరకు పరిస్థితిని తీసుకువచ్చారన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ఏ ఒక్క పథకాన్ని ఆపకుండా అమలు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు.పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ పాలనలో రెండు లక్షల కోట్లు అప్పు మాత్రమే చేసిందని ప్రకటించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎనిమిది లక్షల కోట్లు అప్పులు చేశామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.ప్రజా క్షేత్రంలో ఇప్పటికీ కేసీఆర్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కెసిఆర్ కు మళ్లీ ఓటు వేసేందుకు ఎదురుచూస్తున్నారన్నారు.

నాయకులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని, ఎక్కడికి అక్కడ తమ పరిధిలో ఉన్న సమస్యలపై నాయకులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.పల్లెల్లో వీధి దీపాలు



వెలగడం లేదని, సానిటేషన్ జరగడం లేదని గ్రామీణ ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.యూరియా కొరతతో కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే ముఖం లేకుండా పోయిందన్న కేటీఆర్,మన హయాంలో పదేళ్లపాటు అందరికీ మంచి చేశామని,ఎవరికి చెడు చేసే అలవాటు మనకు లేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మైకు పెట్టి హామీల అమలుపై మాట్లాడమంటే, బూతులు మాత్రమే మాట్లాడుతున్నాడని విమర్శించారు. 42 శాతం కాంట్రాక్టు పనులు బీసీలకు ఇస్తామన్నాడని, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తా అన్నాడని గుర్తు చేశారు. ఇచ్చిన ఏ హామీని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు.సిరిసిల్ల వస్త్ర వ్యాపారులు విద్యుత్ బిల్లుల సబ్సిడీ చెల్లించాలని ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలన్నారు. రాబోవు ఎలక్షన్లకు అందరం సిద్ధంగా ఉండాలని, ఎంపీటీసీ,జడ్పిటిసి స్థానాలు అన్నింటిలో బీఆర్ఎస్ పార్టీ గెలిచేలా పనిచే యాలని పార్టీ కేడర్కు దిశా నిర్దేశం చేశారు.గ్రామాలు,మండలాల వారిగా ఇన్చార్జీలను నియమిస్తామని, ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతను వీడియోలుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టులు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డాగట్ల మురళి, రాష్ట్ర నాయకులు తుల ఉమ, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ధర్మాన్ని నేర్పిన దేవుడు శ్రీకృష్ణుడు

**- భగవద్గీత సనాతన ధర్మంలో ఒక ముఖ్యమైన భాగం - జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్**

**సూర్య-గోదావరిఖని**

ధర్మం, న్యాయం, ప్రేమ, కరుణ వంటి విలువలను పాటించడం ద్వారా మానవ జీవితాన్ని సార్ధకం చేసుకోవచ్చని చెప్పిన దేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు అని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి పట్టణ ప్రజల చౌరస్తాలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు అర్జునుడికి యుద్ధభూమిలో ఉపదేశించిన భగవద్గీత, ధర్మం, కర్మ, మోక్షం వంటి అంశాలపై లోతైన జ్ఞానాన్ని మనకు అందిస్తుందని వివరించారు. శ్రీకృష్ణుడి జీవితంలోని ప్రతి సంఘటన, ప్రతి చర్య ధర్మం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని, రాక్షసులను సంహరించి, ప్రజలను కష్టాల నుండి విముక్తి చేసి, ధర్మాన్ని నెలకొల్పడానికి కృషి చేశారని అన్నారు. హిందూమతంలో, ప్రత్యేకించి



వైష్ణవులలో కృష్ణునిపూజ దేశమంతటా చాలా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. మధురలో బాల కృష్ణునిగా, పూరీలో జగన్నాథునిగా, మహారాష్ట్రలో విఠోబాగా, రాజస్థాన్‌లో శ్రీనాథ్‌జీగా, తిరుమలలో వేంకటేశ్వరునిగా, ఉడిపిలో కృష్ణునిగా, గురువాయూరులో గురువాఐరోపాపగా కృష్ణుని పూజిస్తారని, దైవమే చివరి తీర్పు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. భగవద్గీతలో జ్ఞానం, జ్ఞానోదయం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పబడిందని, భగవద్గీత మానవులకు నిజమైన జ్ఞానాన్ని పొందడానికి, మనిషిలోని అంతర్గత శక్తులను ఉపయోగించుకోవడానికి మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. భగవద్గీత సనాతన ధర్మంలో ఒక ముఖ్యమైన భాగమని, ఇది మనిషి జీవితంలోని వివిధ అంశాలపై మార్గదర్శకత్వం అందిస్తూ.. మోక్షం పొందడానికి ఒక మార్గాన్ని చూపుతుందని చెప్పారు. అనంతరం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఉట్టి కొట్టే కార్యక్రమంలో సరదాగా పాల్గొనడం కనిపించింది. రామగుండం నగర యాదవ సంఘం అధ్యక్షులు పాతపల్లి రవి కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్, వన్ టౌన్ సిఐ ఏ.ఇంద్రసేనారెడ్డి, యాదవ సంఘం నాయకులు గోపు ఐలయ్య యాదవ్, మెండే లింగయ్య యాదవ్, చుక్కల శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ మధు, తదితరులు అధిక సంఖ్యలో యాదవులు, మహిళలు, కృష్ణుడి, గోపికల వేషధారణలో పిల్లలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**- మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్**

**సూర్య, గంభీరావుపేట**



సబ్సిడీ పై వ్యస్యాయ పరికరాలను పొందడానికీ రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎండీ. సలావుద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు, 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సూక్ష్మ రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ మీద పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు.

**- వ్యవసాయ పరికరాలు ఇలా..**

బాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్ సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్.రాయితీ పొందడానికీ అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి మట్టి నమూనా పరీక్షలు కూడా చేసుకొని ఉండాలి రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాస్బుక్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్, అప్లికేషన్ ఫామ్ జతచేయి ఈ నెల 23లోపు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



## సింగరేణిలో పి.ఆర్.పి పై 31వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసనలకు తీర్మానం

**- శాంతియుతంగా పోరాటానికి సీఎంఓఏఐ తీర్మానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పి.ఆర్.పి) చెల్లించడం పై జాప్యం నిరసిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు నల్లబ్యాడ్జిలతో అధికారులు నిరసనలు వ్యక్తం చేయాలని సింగరేణి శాఖకు చెందిన





కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) అధికారుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు భూపాలపల్లి డివిజన్ లో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా అధికారుల వివిధ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పి.ఆర్.పి) అంశం ప్రధాన ఎజెండాగా నిలిచింది. కోల్ ఇండియాలో ఇప్పటికే దీర్ఘకాలం క్రితమే చెల్లింపులు జరిపినప్పటికీ, సింగరేణి అధికారులకు ఇది ఇంకా బకాయి ఉండటం విచారకరమని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఇది అధికారుల వేతనాల్లో ఒక భాగం కావున తక్షణమే పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా నల్ల బ్యాడ్జ్ ధరించడం విజయవంతంగా జరిగిందన్నారు. అన్ని ఏరియాల ఆఫీసర్స్ ప్రతినిధుల సూచనలు స్వీకరించిన అనంతరం, నల్ల బ్యాడ్జ్ ధరించడం కొనసాగించాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. 31 ఆగస్టు వరకు నల్ల బ్యాడ్జ్ ధరించడం కొనసాగుతుందని, తరువాతి కార్యాచరణను సమయానుకూలంగా తెలియజేస్తామని నిర్ణయించారు. ఉన్నత అధికారుల నుండి హామీ లభించినందున, ప్రస్తుత ఆందోళనను శాంతియుతంగా నల్ల బ్యాడ్జ్ ధరించడం ద్వారా కొనసాగించడం జరగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ సింగరేణి శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్, భూపాలపల్లి డివిజన్ అధ్యక్షులు ఎండి.నజీర్, ప్రధాన కార్యదర్శి కె.రమేష్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. రాజగోపాల్, ట్రెజరర్ నరేష్, అన్ని ఏరియాల అధ్యక్షుడు %డ% జనరల్ సెక్రటరీ లతో పాటు,ఇతర ప్రతినిధుల తో పాటు, బిఈసి కో-ఆప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ

**సూర్య,హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కార్యవర్గం ఆదివారం ఎంపికైంది. కమిటీ అధ్యక్షులుగా గిన్నారపు మహేందర్, ఉపాధ్యక్షులుగా గురుకుంట్ల రాజు, కోశాధికారిగా ఇ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఇ వెంకటేష్ , కార్యదర్శిగా ఇ చందు, గౌరవ అధ్యక్షులుగా ఇల్లందుల రమేష్, మునిగాల సారయ్య, సభ్యులుగా తిరుపతి, శ్రీకాంత్, మహేష్, రాజేష్, రాజకుమార్, వినోద్ కుమార్, మోహన్, రాకేష్, పెద్దరాయుడు, కళ్యాణ్, అక్షయ్, వెంకట వంశీలు ఎంపికయ్యారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**సూర్య, వీణవంక**

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని డిప్యూటి ఇంచార్జి గా ఉన్న వైద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆదివారం వీణవంక ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం పరిధిలోని బేతిగల్ సబ్ సెంటర్ లో జాండీస్ అవుట్ బ్రేక్స్ నిర్ధారణలో భాగంగా హౌస్ టు హౌస్ హౌస్ సర్వేలో భాగంగా 38 ఇండ్లలో సర్వే నిర్వహించగా అందులో 83 మంది జనాభా కి స్క్రీన్ నిర్వహించారు. అందులో రెండు ఫీవర్ కేసు లు లభించగా వాళ్ళకి బ్లడ్ శాంపిల్స్ తీసి మలేరియా నిర్ధారణ కోసం పంపించారు. అదే విధంగా రాపిడ్ డయాగ్నొస్టిక్ టెస్ట్ ద్వారా డెంగ్యూ లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని 14 మందికి టెస్ట్ చేయగా అవి నెగిటివ్ అని నిర్ధారణగా తేలింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చేయాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఇంటి చుట్టుపక్కల నిలువ నీటిని ఉండకుండా చూసుకోవాలని, జలుబు, దగ్గు, తలనొప్పి, ఒళ్ళు నొప్పులతో లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే ఆశా, ఏఎన్ఎం సిబ్బంది దగ్గర రాపిడ్ కిట్ పరీక్ష ద్వారా డెంగి లక్షణాలని చూసుకొని అవసరమైతే సమీప పి.హెచ్.సి దగ్గర మందులకి సంప్రదింపచేయాలని సూచించారు. రాబోవు ఐదు రోజులు గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని, గ్రామ ప్రజలు ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ హౌస్ సర్వేలో వైద్య బృందం డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ వరుణ, డాక్టర్ రజనీకాంత్, ఎం.ఎల్.హెచ్.పి, డాక్టర్ రత్నమాల, ఎం.ఎల్.హెచ్.పి డి. అనిల్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్, ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రెజంగ్ల రాజ్ కలశ యాత్రకి యాదవ కులస్తుల ఘన స్వాగతం

**సూర్య సిరిసిల్ల టౌన్**

అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల కేంద్రానికి విచ్చేసిన రెజంగ్ల రాజ్ కలశ యాత్రకి యాదవ్ కులస్తులు ఘన స్వాగతం పలికారు. సిరిసిల్లకు విచ్చేస్తున్న అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించినటు



వంటి రెజంగ్ల రాజ్ కలశ యాత్రకి సిరిసిల్లలో స్వాగతం పలికారు. విచ్చేసిన ముఖ్య అతిథులకు శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కలశ యాత్రలో ముఖ్య అతిథిగా వచ్చిన కన్వీనర్ మాజీ సైనికుల విభాగం జక్కుల శ్రీనివాస్ యాదవ్ కు పూలమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ హక్కుల గురించి ప్రతి ఒక్కరూ పాటుపడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షులు ఎటి యాదవ్, రాష్ట్ర నాయకులు నవీన్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసరి బాలరాజు యాదవ్,జిల్లా కార్యదర్శి మిరాల శ్రీనివాస్ యాదవ్, మండల మాజీ యాదవ సంఘం అధ్యక్షులు గోగు మల్లేశం యాదవ్,జంగం శ్రీనివాస్ యాదవ్,నూనె హరీష్, వేల్పుల సాయి,ప్రసాద్ యాదవ్,కావటి మల్లేశం, జంగం సత్తయ్య,భోగి శ్రీనివాస్,నక్క సతీష్, సురేష్,బండ అంజయ్య,మండల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం కలశ యాత్రను సిరిసిల్లలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

## వెలిచాల ప్రజా కార్యాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ లో జరిగిన పలు వివాహాది కార్యక్రమాలకు హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొత్తపల్లి లో ఉన్న వెలిచాల ప్రజా కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ కు వెలిచాల రాజేందర్ రావు స్వాగతం పలికారు. వారిని ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. వెలిచాల రాజేందర్ రావు ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ తో పలు అంశాలపై చర్చించారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ మేరకు కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ యంత్రాంగాన్ని అన్ని విధాలా సమాయత్తం చేస్తున్నామని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని, ఇందుకు ఒక ప్రత్యేక స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నామని ఆది శ్రీనివాసకు రాజేందర్ రావు వివరించారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలపై కూడా రాజేందర్ రావు చర్చించారు.

## సార్ జరా బోరింగ్ బాగు చేయించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ టవర్ లైన్‌లోని బోరింగ్ చెడిపోయింది. కట్టెకొల ఓదెలు ఇంటి ముందు ఉన్న బోరింగ్‌ను జరా అధికారులు బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



**- పివీరావు, సెంటినరీ కాలనీ, సూర్య,**

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి

**సూర్య కోనరావుపేట**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం లో సైబర్ నేరాలపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ... సెల్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్నీ అనర్థాలు కూడా ఉన్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి సాగుకు



పాల్పడినా, రవాణా చేసినా మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువ మంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు వదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని, అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్‌లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారన్నారు. రుణయాప్‌లను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా రవీందర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షు డు గా మార్త రవీందర్ ఎంపికయ్యారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సంఘం సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా జరిగిన సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఆర్. చారి మాట్లాడుతూ ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలపై ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రావి డెంట్ ఫండ్ విషయంపై ఈనెల 25 లోగా పరిష్కారం కోసం ప్రయత్ని స్తున్నట్లు తెలిపారు. హుజురాబాద్ యందు ఒక రిటైర్ మెంట్ భవనం కోసం ప్రయత్నం చేయాలన్నారు. సిసిఎస్ గానీ, పిఎఫ్ గానీ సభ్యులు చనిపోయిన వారి భార్యలకు నూతన పెన్షన్ ఇప్పించుటకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి పేరాల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు ఈవిఆర్ నర్సయ్య, కోశాధికారి ఏ. బాపురెడ్డి, నాయకులు బొంగోని రాజమౌళి, ఎం. రాజమౌళి, రావుల రఘుపతి, బి. గంగరాజులు, మంద కనకయ్య, రంగు పండరి, గోలి ఉపేందర్, వైకే స్వామి, కెపి రెడ్డి, బి. మొగిలి, పి. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి

**- సబ్ ఇన్స్పెక్టర్ కె.శేఖర్ రెడ్డి**

**సూర్య వీణవంక / శంకరపట్నం**

గణేష్ మండప నిర్వాహకులు భద్రత, బందోబస్తు కోసం తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ కె.శేఖర్ రెడ్డి తెలిపారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు నిర్వాహకులు https://policeporta l.tspolice. gov.in/index. htm%వేబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అందజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని, సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా Dial 100కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## పార్కింగ్ చేసిన కారుకు నిప్పు అంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

**సూర్య గంగాధర**




గంగాధర మండలం మధుర నగర్ గ్రామానికి చెంది న ఓ వ్యక్తి పార్కింగ్ చేసిన కారుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించిన సంఘటన చేసు కుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంగాధర మండలంలోని మధురనగర్ కి చెందిన మోతె శ్రీహరి రెడ్డి అనే వ్యక్తి తన కారుని ఇంటి పక్కన పార్కింగ్ చేయగా నిన్న శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అతని కారుకి నిప్పంటించినట్లు తెలిపారు. వెళ్లగా కారు యజమాని మంటలను గమని ంచి అట్టి మంటలను ఆర్పి పోలీసులకు సమాచారం అందించిన్నట్లు పేర్కొ న్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష తెలిపారు.

## వృధాగా.... పబ్లిక్ టాయిలెట్లు..!!

**సూర్య, హుజురాబాద్**



ప్రజల సౌకర్యార్థం లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు మున్సిపల్ నిర్వహణ లేక వృధాగా మారింది. గత మున్సిపల్ పాలకవర్గం హయాంలో హుజురాబాద్ పట్టణంలోని ప్రజల సౌకర్యార్థం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా, బస్టాండ్ వద్ద, గ్రంథాలయం వద్ద లక్షలాది రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ ఎవరికి కేటాయించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. వృధాగా మారిన పబ్లిక్ టాయిలెట్స్ ను కమిషనర్ స్పందించి ఉపయోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుని మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని బతుకమ్మ సొళ్ల వద్ద ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో బొడిగే సందీప్ అనే యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం... బొడిగె సందీప్(25) ఆదివారం తన స్కూటీ పై బతుకమ్మ సొళ్ల వద్ద నుండి వస్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొనడంతో సందీప్ కు తీవ్ర గాయాలయ్యాయని, వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ సందీప్ అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య ప్రత్యూష, ఇద్దరు పిల్లలు శ్రీత్విక్, ఆయాన్ష్ లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా సందీప్ ను ఢీకొని ఆగకుండా తప్పించుకుని వెళ్లిన వాహనాన్ని పోలీసులు విచారణ జరిపి స్వాధీనం తీసుకున్నట్లు తెలిసింది.

**మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ...**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బొడిగే సందీప్ కుటుంబ సభ్యులు తిరుపతి లను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. సందీప్ మృతి పట్ల తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ కు తక్కళ్ళపల్లి విద్యార్థిని జి.సహస్ర ఎంపిక


**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని గంగాధర సహస్ర ఆదివారం జగిత్యాల మినీ స్టేడియం లో జరిగిన జిల్లా అండర్ 15 వాలీబాల్ ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రాహీంపట్నంలో ఈనెల 18,19 తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు – అబ్దుల్ కరీం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పిడి. అంకం శేఖర్, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు అభినందించారు.

## మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలశీలోని జగ్గయ్యపల్లి గ్రామంలో జగ్గయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పొనగంటి బాపురావు తండ్రి పొనగంటి మధునారావు ఇటీవల మరణించారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట తాజా, మాజీ కౌన్సిలర్ రాజు, ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మెన్ కోటి, అజయ్, రవి, లింగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్

**- లో లెవెల్ బ్రిడ్జి పనులపై బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ ఆగ్రహం**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట రహదారిపై నిర్మాణంలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి పనులను ఆదివారం భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,.. ప్రజల ప్రయోజనాలను విస్మరించి కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇంతకుముందు పలుమార్లు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా లో లెవెల్ బ్రిడ్జి స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని తాము డిమాండ్ చేసినా, అధికారాలు పట్టించుకోకపోవడంతో సాధారణ లో లెవెల్ బ్రిడ్జి పనులు ప్రారంభించారని ఆయన అన్నారు. సుమారు తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న ఈ పనుల్లో, పక్కదారి ఏర్పాటు చేయకుండానే బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతో ందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం పక్కన పెట్టి కాంట్రాక్టర్ల లాభం కోసం పనులు జరుగుతున్నాయని జుశ్రీవవ్‌తీఅషి దుర్వినియోగం అవుతోందని అయన ఆరోపించారు. తక్కువగా నిధులు వచ్చాయని కారణా లు చెబుతూ సంబంధిత అధికారులు తప్పించుకోవడం అంగీకారయోగ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. కోనరావుపేట మండల కేంద్రంలో నుండి శివగంగలపల్లి–ఎగ్లాస్పూర్ గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ముందుగా రోడ్డు పనులు పూర్తి చేసి తర్వాతే బ్రిడ్జి పనులు ప్రారంభించాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, దుర్గం తిరుపతి గౌడ్, ఎగ్గే మల్లేశం, తాళ్లపల్లి సుమన్, లంబ వేణు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్**



తిమ్మాపూర్ మండల్ లోని లక్ష్మి దేవిపల్లి గ్రామానికి చెందిన నీలం జగన్ రెడ్డి బి రేఖ వివాహానికి ముఖ్యఅతిథి హాజరై నూతన వధూవరులను కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాలా రాజేందర్ రావు, తిమ్మాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో మామిడి అనిల్ కుమార్ శ్రీనివాస్ గౌడ్ మాజీ వార్డు మెంబర్ రాయమల్లు కొండయ్య తిరుపతి మల్లారెడ్డి శ్రీనివాస్ శ్రీనన్న యువసేన సభ్యులు రాజు మధుకర్ సందీప్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన వరాల సంపత్, మంద రాజిరెడ్డి లు గత కొన్ని నెల ల క్రితం అనారోగ్యాని కి గురై చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకోగా ఇటీవల ప్రభుత్వం నుండి మంజూరీ కాగా ఆదివారం మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వరాల రమేష్, నాయకులు తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ అశోక్ జీ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలు తప్పనిసరిగా స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు,అమ్మకాలు చేయాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసి ట్రంప్ టారిఫ్ లకు సమాధాన మివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా, అమెరికా,టర్కీ బయ్ కాట్ తమ నినాదంగా తీసుకొని దేశభక్తిని చాటాలన్నారు.



ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో... వ్యాపార మార్గాలు, చెల్లింపు విధానాలు, కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయన్నారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయ పూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయని తెలిపారు. మరోవైపు, చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ, మన తయారీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధమన్నారు. అంతే కాకుండా విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, ముఖ్యంగా చైనా, టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు, సేవలను బహిష్కరించడం, విదేశీ విశ్వవిద్యాల యాల్లో చదువుకు బదులుగా భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక ఉత్పత్తులు, శిల్పులను ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరమని గుర్తు చేశారు.ఇవి దేశ ఆర్థిక శక్తిని పెంచి, స్థానిక ఉపాధి, వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయన్నారు.

## బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్ల ఎంపిక

**సూర్య ఇందూర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మహిళా మరియు పురుషుల క్రీడాకారుల ఎంపికలను జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించడం జరిగింది. ఎంపికలకు ఉమ్మడి జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనడం జరిగింది, ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా %ఙూ% పవన్ కుమార్ విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. పవన్ కుమార్ మాట్లాడుతూ తాను కూడా మొదట బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారున్నని,బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో ఎన్నో పథకాలు సాధించానని గుర్తుకు చేసుకోవడం జరిగింది. క్రీడాకారులు జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు తెలిపారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా జిల్లా సంఘం కృషి చేస్తుందని రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పథకాలు సాధిస్తుందని, జిల్లా క్రీడా మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు స్థలాన్ని కేటాయించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గారికి తెలియజేయడం జరిగింది. జిల్లా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన డివైస్ఓ పవన్ ను శాలువతో సన్మానించడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరుగుతుంది .ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు గోలేటి ,కొమరం భీమా ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా మరియు పురుషుల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు.ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ ,కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి,కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్,,కార్యవర్గం సభ్యులు భాగ్యశ్రీ, గీత, సింధుజ, మరియు సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తిక్,సాయికుమార్, పూజ పాల్గొన్నారు.

## మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

**- ఎస్సై ఆంజనేయులు**

**సూర్య- బిక్కనూర్**



వినాయక చవితి సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో పర్మిషన్ తీసుకోవాలని, మండపాల వద్ద, విగ్రహ ప్రతిష్ట సమయంలో, నిమజ్జన సమయంలో డిజే లు ఉపయోగించవద్దని, డీజే లు ఉపయోగిస్తే గుండెపోటుతో బాధపడే వారికి ఇబ్బందులు తలెత్తుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ ఐ నరేందర్, పోలీస్ సిబ్బంది, అఖిలపక్ష నాయకులు, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి జాలరి మృతి

**సూర్య- నవీపేట్**

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసు కుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గుడిమెట్ల శంకర్ (45) శుక్రవారం సాయంత్రం అనం తగిరి శివారులో గల చింతలచెరువులో



చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఆదివారం శవం నీటి పైకి తేలగా కుటుంబ సభ్యులు శంకర్ మృతదేహంగా గుర్తించారు. కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ముస్త్యాల గ్రామంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**- గ్రామ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ పెరుమాళ్ళ మహేశ్వరరావు, రామగిరి నాగరాజు, నడిపెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, సుధామల మొగిలి, సుందిల్ల సురేష్, సుంకరి పోతరాజు, సుందిల్ల రామ్, గోసిక సురేష్, మచ్చ రవీందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ యువ ప్రో కబడ్డీకి నూకలమర్రి వాసి ఎంపిక

**సూర్య, వేములవాడ**

వేములవాడ మండలంలోని నూకలమర్రి గ్రామ కబడ్డి క్రీడాకారుడు చందనం ప్రశాంత్ తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకున్నా డు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రశాంత్ గతములో జాతీయ స్థాయిలో కబడ్డిలో పాల్గొని మా గ్రామానికి పేరు తెచ్చారు.ఇపుడు ఆగస్టు నెలలో 24నుండి ప్రారంభం కానున్న తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకునందుకు ప్రశాంత్ ను జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రపంచ స్థాయిలో కబడ్డీలో పాల్గొని, గ్రామానికి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులకు ఆహ్వానం

**- మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి**

**- చివరి తేదీ 23 వరకు**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఐదు ఎకరాల్లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం రాయితీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలి

**- ఈడి బదావత్ వెంకన్న జాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ద్వారా నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఈడీ(కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్) అన్నారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం లోని ప్రధాన కార్యాలయంలో క్వాలిటీ విభాగంతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా 17 ఓపెన్ కాస్ట్, 22 అండర్ గ్రౌండ్స్‌లోని కోల్ సీమ్స్‌లో కోల్ గ్రేడేషన్, గ్రేడ్ స్లిప్పేజ్ లేకుండా కస్టమర్లకు అంగీకరించిన స్థాయి నాణ్యత కలిగిన బొగ్గు సరఫరా చేసి, జరిమానాలు లేని విధంగా క్వాలిటీ మెకానిజం పటిష్టం చేయాలని, కోల్ కస్టమర్లను తిరిగి ఆకర్షించే మార్కెటింగ్ వ్యూహాలు రూపొందించడం, కొత్త కస్టమర్ బేస్ పెంపుతో పాటు నాణ్యత హామీ ఇవ్వడం, మైనింగ్ ఆపరేషన్స్ సమయంలో బొగ్గు నాణ్యత కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్వాలిటీ రివ్యూ మీటింగ్ ఆధ్వర్యంలో అన్ని ఏరియా జీఎంలతో, కార్పొరేట్ జీఎం (క్వాలిటీ) సమన్వయంతో నిర్వహించటం, యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటిఆర్) సమర్పణ, బొగ్గు నాణ్యత పరిరక్షణ, కస్టమర్ నమ్మకం పెంపు, మార్కెటింగ్ వ్యూహాల బలోపేతం దిశగా మరింత సమగ్ర చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కార్పొరేట్ జీఎం (క్వాలిటీ) రవికుమార్, కొత్తగూడెం రీజియన్ జీఎం (క్వాలిటీ) వెంకటరమణ, డీజీఎం (అనలిటిక్స్) లోకనాథ్, డీజీఎం (మార్కెటింగ్) సురేంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## అందరం ఒకటైతే విజయం మనదే

**- చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్**

**సూర్య ఓదెల**



మండలంలో అత్యధికంగా ఉన్న ముదిరాజులు ఒకతాటిపై వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపించాలని జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులలో ఉద్యోగులు,న్యాయవాదులు, విద్యావంతులు, రాజకీయనాయకులు, అన్నదాతలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులుతో పాటుగా వివిధ రంగాల్లో ఉన్నవారందరూ ఐక్యంగా ఉండి మండలంలో స్థానిక సంవత్సర ఎన్నికల్లో మన సత్తా చాటాలని, ప్రతి గ్రామంలో వార్డ్ మెంబర్ నుండి ప్రతి పదవికి పోటీ చేసిన ముదిరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన పై ఉందని ఆయన అన్నారు.ఒకరి కింద బానిసలై బతకాల్సిన అవసరం మనకు లేదని, మనమంతా ఒకే తాటిపైకి వస్తే అన్ని పదవులు చేపట్టవచ్చు అని అన్నారు. అదేవిధంగా ముదిరాజ్ హక్కులను సాధన అనేదే ప్రధాన భూమిక పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదేవిధంగా ఒకే ముదిరాజ్ సంఘం ఒకే పోరాటం అనే నినాదంతో ముందుకు సాగితే ప్రతిదీ సాధ్యమే అని గమనించాలని, ప్రతి ఒక్క ముదిరాజ్ కలసికట్టుగా మన ముదిరాజులు ఎక్కడ ఏ గ్రామంలో పోటీ చేసిన వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అదేవిధంగా స్థానిక సంస్థలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.

## టియుడబ్ల్యూజే (ఐజెయు)2 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య గంభీరావుపేట**

టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షు డిగా బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంతోష్ చారి, కోశాధికారిగా నారో జు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలుగా పల్లె శ్రీనివాస్, బ్రహ్మచారి అర్జు న్ రెడ్డి, సలహాదారులుగా సిరిపురం అంజయ్య, పెరియర్ రామస్వామి, ఏడబోయిన శంకర్, రమేష్, గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన నారాయణ, షేక్ షబ్బీర్, మిట్టపల్లి బాలరాజు, భరత్, తోక దేవదాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.